# ఒకటీ / పదీ

శ్రీ శ్రీ

ఈ ఫస్టోబరు రోజు ఎవరా వస్త
చెప్పండి కాస్త ఎవరా వస్తున్న రాజు

ఆరంభమంగళముహూర్తం ఆసన్నమయింది
ఆహ్వానంకోసం మా గానం ఆయత్తమయింది

అయితే ఆ వస్తున్నది ఆం అవునో కాదో
ఆస్వాదించబోయే అనుభవం ఆఖరికి తీపో చేదో

శ్రీరాములు చుట్టి చిత్తగించవలెను దాకా
ప్రవహించిన విజయ ప్రభవించే తనయ

ఆం కాకపోతే ఏం అందులో ఒక ముక్క
ఆ ముక్కలో ఒక చెక్క అయినా ఇదే మా ఓం

అదో పదో నెల బాల
హాస విశాల
పుట్టింటికి కొస్తోంది
పూర్ణ గర్భిణి

౨

తారంగం తారంగం లాలీ లాలీ
ఆనందం ఆనందం హాయీ హాయీ
శంఖాలూ ఢంకాలూ మ్రోగించండీ
స్నేహార్ద్రం సౌహార్దం సాధించండీ

రైలుబండి లేటయిందా
వంతెన చుట్టూ వరదలా
ఇంజన్ సరిగ్గా లేదూ
ఎందు కదంతా పోదూ

పూల దండలతో
నిండింది స్టేషన్
కోటి గొంతుకలతో
పాడింది నేషన్

పదిలంగా పొగబండి
చేరింది డెస్టినేషన్
రారండీ రారండీ యావన్మందీ
ఆడండీ పాడండీ హ్లాదం చెందీ

3

ఆంధ్రరాష్ట్రం ఆగమనం
అసత్యం కాజాలని చారిత్రక వాగ్దానం
మన చరిత్రాత్మక నిరంతరాందోళన
చరితార్థమయిందీ నాడు
ఈ రాష్ట్రం ఇదిగో ఇప్పుడే చెబుతున్నా
ఏదోకొందరి సదుపాయానికేర్పడలేదు
ఎవరోకొందరుద్యోగులకని వేర్పడలేదు
ముక్కోటి ఆంధ్రుల అకుంఠిత దీక్ష
అజేయ సంకల్పం
ఆంధ్రావతరణకి కారణం
ఈరోజు ఊరేగింపులు జరుగుతాయ్ నిజమే
ఉత్సవాలు జరుగుతాయ్ నిజమే
ఉత్సాహం ఉప్పొంగుతుంది నిజమే
యథావిధిగా అన్నిలాంఛనాలూ సాగుతాయ్
నిజమే.

కాని ఆ లాంఛనాలన్నింటి తర్వాత
వచ్చిన అతిథులు వెళ్ళిపోయిన తర్వాత
పాటలూ ప్రసంగాలు జయజయధ్వానాలూ
చల్లబడ్డ తర్వాత
సంబరాల తర్వాత
సంపాదకీయాల తర్వాత
సామాన్యమానవుడి భుజస్కంధాలమీద
సమస్తభారం పడుతుంది
అతనిదీ ఈ రాష్ట్రం
అతనికోసం ఈ రాష్ట్రం
పెత్తనం చెయ్యాలని ముందుకొచ్చే
పెద్దలిది గ్రహించాలని హెచ్చరిక

శుభంగా శోభావహంగా
ఆకారం తాల్చుతున్న ఆంధ్రరాష్ట్రం
ఆంధ్రజాతి కంతటికీ విజయం
ఆంధ్ర సంస్కృతికి అఖండ విజయం
ముఖ్యంగా అతి ముఖ్యంగా
ఆంధ్రభాషకిది అపూర్వ విజయం

ఇది వినండి మరి
విప్లవం మున్ముందు మనుష్యుని మనస్సులో
ప్రారంభమవుతుంది
మనఃప్రపంచానికి బాహ్య స్వరూపం భాష
భాషావిప్లవమే భావవిప్లవం
అందుకే ఈ ఆనంద సమయంలో
భాషలోనూ భావంలోనూ విప్లవం తెచ్చిన
మహా మానవులైన
మన గిడుగు గురజాడ వీరేశలింగం
మహనీయులను
నా మనఃఫలకంముందు సాక్షాత్కరింపజేసుకొని
నమస్కరిస్తున్నాను
వారిచ్చిన ఆశీర్వాదాలు
తీర్చిదిద్దిన ఒరవడులు
చిరకాలం మన ఆంధ్రావనికి
శ్రీరామరక్ష
దేవతలా మానవులే దీవించాలి
దేశంలో దేవత్వం దీపించాలి

౪

ఈ అక్టోబరు శుభవేళ
నిన్నటి మన స్వరూపం స్మరించి
నేటి మన స్వభావం గ్రహించి
రేపటి మన సమాజంకోసం కలిసిమెలసి
క్రమించుదాం

నిన్న మన ఓడరేవులనుంచి దేశదేశాలకి
మన నాగరికత నౌకాయానాలు చేసింది
నేను మన రహదార్లు ఎద్దుబళ్ళకి ఏడుపు
తెప్పిస్తున్నాయ్
ఇనుపదార్లు ఇరుకైపోయినాయ్
రేపు మన విశాలాంధ్ర విమానాశ్రయాలనుంచి
మహాకాశాల్లో మన విమానాలు ప్రయాణం
చేస్తాయ్

నిన్నటి మన రాజనగరాల్లో
రత్నరాసుల విపణివీధులు
విదేశీయులకి విభ్రాంతికలిగించాయ్
నేడు పట్టణాల పాలకసంఘాలు
దరిద్రాలను తరిమివెయ్యలేక
అంధకారాన్ని అరికట్టలేక
అటుమటించి అల్లాడుతున్నాయ్

రేపటి మన జల విద్యుత్ ప్రణాళికలు
సిమెంట్ కాంక్రీట్ వినిర్మాణాలు
ట్రాక్టర్లు బుల్డోజర్లు
పారిశ్రామిక వ్యావసాయిక సహాసమానాభి
వృద్ధితో
ప్రతికుటుంబానికీ ఒకనివాసగృహం చూపిస్తాయ్
ప్రతివ్యక్తిచేతికీ ఒకపని కల్పిస్తాయ్
ప్రతిమనస్సులో ఒకపరిశుభ్రమైన గీతం పలికిస్తాయ్

నిన్న మనదేశం మహామంత్రులైన అక్కన్న
మాదన్నలని లోకానికిచ్చింది
నేను మంత్రిపదవుల మంతనాలతో
వాతావరణంలో
దుమ్ముదుమారం చెలరేగింది
రేపు జాతినంతటినీ ఏకమార్గంలో నడిపించి
అఖిలభారతావనికే ఆదర్శం చూపించగల
మహానాయకుడు మనకు లభిస్తాడు

నిన్న తమకంటె హెచ్చువారి కాళ్ళు పట్టుకొని
కొలిచి
తమకన్న తక్కువవారిని కాళ్ళకిందపట్టి అణచి
చిరునవ్వుతో స్తిమితంగా సర్దుకుపోయే
మన సత్త్వం
నేను ఆ మన సత్త్వపు అవశేషాల నెదిరించి
పోరాడుతున్న వారి తిరుగుబాటు
రేగించిన ప్రచండ సంఘర్షణల
ప్రభంజన గర్జన

రేపు మానవుడు మానవునిలోని నూతన
సత్త్వం గుర్తించి మాననీయములైన
సరికొత్తమర్యాదలు సృష్టించే
మహత్తర కాలం

నిన్న కవిత్వానికి రాజాధిరాజుల ఆదరణ
నేడు ప్రభువులలో పరిపాలకులలో ఇంకిపోతున్న
రసహృదయం
ఆనందానికి అవకాశాలూ తీరుబాటూ లేని
అసంఖ్యాక ప్రజానీకం
రేపు మేలుకొన్న ప్రజలు శిరస్సునధరించి
ఆదరించే అతినవీన కవితామాధుర్యం

సంతోషం సంరంభం నేడే నేడే
సామర్థ్యం సౌభాగ్యం రేపే రేపే ★